
ANN తెలుగు
Follow: @ANNTELUGU
REGISTERED NUMBER
APTEL/2014/58382
13-04-2026
# మహా పత్రిక
తిరుపతి, హైదరాబాద్ | సంపుటి- 23 | సంచిక- 106 | పేజీలు-04 | వెల-రూ.6
PUBLISHED FROM TIRUPATI | HYDERABAD | సోమవారం | WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

## మహిళా బిల్లుకు మద్దతు తెలపండి
- ఏప్రిల్ 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్
- బీజేపీ ఎంపీలందరికీ విప్ జారీ

06



## మౌనమైన మధుర గాత్రం
- సంగీత సరస్వతి ఆశా భోంస్లే కన్నుమూత
- ఏడు దశాబ్దాల స్వర ప్రస్థానం ముగిసింది
- భారతీయ సంగీతానికి తీరని లోటు
- పోరాట పటిమకు చిరునామా 'ఆశ'మ్మ

08



## మా పాలనలో పొరపాట్లు జరిగాయి
- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- క్షేత్రస్థాయి శ్రేణులను దూరం చేసుకున్నాం
- త్వరలో పాదయాత్ర చేస్తా.. టీఆర్ఎస్ గా పేరుమార్పే యోచన

04



## నిస్వార్థ సేవకు నిలువెత్తు సాక్ష్యం
### వరుపుల జోగిరాజుకు మరణానంతర గౌరవం



**హైదరాబాద్, మహా:** సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఒక మహనీయుడి సేవలు ఎప్పుడూ మరుగున పడవు. ప్రత్తిపాడుకు చెందిన ప్రముఖ సామాజిక సేవా ధృవతార 'దివంగత వరుపుల జోగిరాజు' పత్తిపాడు నియోజకవర్గంలో అందించిన సేవలకు గుర్తింపుగా ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026లో లైఫ్ టైం సర్వీస్ ఎక్స్ లెన్స్ అవార్డుకు ఎంపిక చేచయగా, ఆయన కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఏప్రిల్ 11న హైదరాబాద్‌లో జరిగిన అవార్డ్స్ వేడుకకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిధులుగా హాజరుకాగా, ఈ సందర్భంగా జోగిరాజు సేవలపై ప్రదర్శించిన ఏవీ ఆహుతులను భావోద్వేగానికి గురిచేసింది. ఒక సాధారణ వ్యక్తిగా ప్రస్థానం మొదలుపెట్టి, సమాజంలోని అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన కృషి అసాధారణం. వరుపుల జోగిరాజు గారు కేవలం విద్యా, వైద్య రంగాలకే కాకుండా, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తన వంతు సహాయం అందించారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం అందించడం, గ్రామాలలోని మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ఆయన పడ్డ తపన ఎందరికో స్ఫూర్తినిచ్చింది. ఈ అవార్డు ప్రదాన సమయంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సభికులు భావోద్వేగానికి లోనయ్యారు. సమాజంలో నిస్వార్థంగా పనిచేసే వ్యక్తులు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారు చేసిన పనులు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. జోగిరాజు గారి వారసులు ఆయన ఆశయాలను అదే ఉత్సాహంతో ముందుకు తీసుకువెళ్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఒక మనిషి సమాజానికి ఎంత ఇచ్చాడు అనేదే నిజమైన పురస్కారం అని, ఈ గౌరవం ఆయన త్యాగానికి దక్కిన అరుదైన నివాళి అని అతిథులు కొనియాడారు.



# సేవకు గుర్తింపు విజయానికి గౌరవం

**ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ .. ప్రాణదాతలకు.. బిజినెస్ లీడర్లకు పురస్కారం**

ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్...సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి. ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్ తో పట్టాభిషేకం చేసింది. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 వేడుకకు సోమాజిగూడ కత్రియా హోటల్ లో వైభవంగా జరగ్గా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్ వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, కంది మౌనారెడ్డి, ఏఎన్ఎన్ తెలుగు సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, జీఎం అరవింద్ రెడ్డి తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిధులు బహుమతులు అందజేశారు.

**- మహా, హైదరాబాద్**

ప్రత్యేక కథనం 2,3లో



## అమెరికా మా నమ్మకాన్ని పొందలేకపోయింది : ఇరాన్

*పశ్చిమాసియా వివాదాన్ని పరిష్కరించడమే లక్ష్యంగా జరిగిన చర్చల్లో ఇరాన్ నమ్మకాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్ ఆరోపించారు. యుద్ధం ముగింపునకు సంబంధించి అమెరికాతో చర్చలు విఫలం కావడానికి అగ్రరాజ్యమే కారణమని వ్యాఖ్యానించారు. 21 గంటల పాటు జరిగిన చర్చల సందర్భంగా తమ ప్రతినిధి బృందం సానుకూల ప్రతిపాదనలు అందించిందనప్పటికీ, అమెరికన్లు తమ నమ్మకాన్ని పొందలేకపోయారని ఎక్స్ వేదికగా తెలిపారు.*

# చర్చలు విఫలం
## ఇరాన్ వల్లేనన్న ట్రంప్
### అమెరికా తమ నమ్మకం పొందలేకపోయిందన్న ఇరాన్.. హర్మూజ్‌లో ఉద్రిక్తత

**మహా నెట్ వర్క్ :** పాకిస్థాన్ వేదికగా ఇరాన్‌తో జరిగిన శాంతి చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే విఫలమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలను అడ్డుకునేలా తక్షణమే సముద్ర దిగ్బంధనాన్ని ప్రారంభించాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించారు. ఈ కీలక జలమార్గంపై వ్యూహాత్మక నియంత్రణ సాధించడం ద్వారా, ఇరాన్ ఆర్థిక వనరులను, వారికున్న ప్రధాన బలాన్ని పూర్తిగా దెబ్బతీయాలని ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్‌కు సుంకం చెల్లించిన ప్రతి నౌకను వెంబడించి అడ్డుకోవాలని తమ నౌకాదళానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. అవసరమైతే వాటిని నిలిపివేయాలని యూఎస్ నేవీని ఆదేశించినట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' పోస్ట్‌లో పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన టోల్ చెల్లించే ఎవరికీ సముద్రాలపై సురక్షితమైన ప్రయాణం ఉండబోదని ట్రంప్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

### హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ఇరాన్ మాట ఇచ్చింది: ట్రంప్

హర్మూజ్ జలసంధిని తెరుస్తామని మాటిచ్చిన ఇరాన్, ఉద్దేశపూర్వకంగానే ఆ మాట తప్పిందని డొనాల్డ్ ట్రంప్ మండి పడ్డారు. ఇరాన్ చర్యల వల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇరాన్ ప్రతిష్ట ఇప్పటికే మంటగలిసిందని, అంతర్జాతీయ చట్టాలను వారు ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆ అంతర్జాతీయ జలమార్గాన్ని అత్యంత వేగంగా తెరవాలని వార్నింగ్ ఇచ్చారు. సరైన సమయంలో ఇరాన్ పని పట్టడానికి అమెరికా సిద్ధంగా ఉందని ట్రంప్ హెచ్చరించారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలే టాప్
### ఫస్ట్ ఇయర్ 66.80, సెకండ్ ఇయర్ 70.58 శాతం ఉత్తీర్ణత
**సత్తా చాటిన గ్రామీణ విద్యార్థులు.. మే 13 నుంచి సప్లిమెంటరీ సమరం**



**హైదరాబాద్, మహా:** తెలంగాణ విద్యా రంగంలో అత్యంత కీలకమైన ఘట్టం ఇంటర్మీడియట్ ఫలితాల వెల్లడితో ఆదివారం నాడు ఆవిష్కృతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్కంఠతో ఎదురుచూసిన ఈ ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఇంటర్ బోర్డు కార్యాలయంలో అధికారికంగా విడుదల చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే బోర్డు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం, రికార్డు స్థాయిలో కేవలం 20 రోజుల్లోనే మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేయడం విశేషం. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగిన పరీక్షలకు హాజరైన దాదాపు తొమ్మిదిన్నర లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఫలితాల్లో గతేడాది కంటే మెరుగైన ఉత్తీర్ణత నమోదు కావడం విద్యాశాఖ సాధించిన విజయంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రథమ సంవత్సరంలో 66.20 శాతం, ద్వితీయ సంవత్సరంలో 70.58 శాతం ఉత్తీర్ణత సాధించడం ద్వారా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయనే సంకేతాలు వెలువడ్డాయి.ఈ ఏడాది ఫలితాల్లోనూ బాలికలు తమ విజయ పరంపరను కొనసాగిస్తూ బాలురను వెనక్కి నెట్టడం గమనార్హం. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా బాలికల ఉత్తీర్ణత శాతంలో భారీ వ్యత్యాసం కనిపించింది. ప్రథమ సంవత్సరంలో బాలికలు 74.40 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు కేవలం 57.69 శాతానికే పరిమితమయ్యారు. ద్వితీయ సంవత్సరంలోనూ ఇదే తరహా ధాటిని ప్రదర్శించిన బాలికలు, అటు చదువులోనూ ఇటు క్రమశిక్షణలోనూ తామే సాటి అని నిరూపించుకున్నారు.

మిగతా 6లో

## వన్యప్రాణి సంరక్షణలో అనంత అధ్యాయం

*జామ్‌నగర్ వేదికగా 'వంతారా' వర్సిటీకి అంకురార్పణ*
*ప్రపంచంలోనే తొలి ఇంటిగ్రేటెడ్ వైల్డ్‌లైఫ్ - వెటర్నరీ విశ్వవిద్యాలయం*
*ప్రకృతి సేవలో తలమునకలవుదాం.. అనంత్ అంబానీ పిలుపు*



**జామ్‌నగర్,మహా:** భారతీయ ఆధ్యాత్మికతను, ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని మేళవిస్తూ.. వన్యప్రాణుల సంరక్షణలో సరికొత్త సువర్ణాధ్యాయానికి అనంత్ అంబానీ నాంది పలికారు. గుజరాత్‌లోని జామ్‌నగర్ వేదికగా, ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా వన్యప్రాణుల సంరక్షణ , పశువైద్య శాస్త్రాల కలయికతో రూపుదిద్దుకుంటున్న 'వంతారా యూనివర్సిటీ'కి ఆయన వైభవంగా శంకుస్థాపన చేశారు. ఇది కేవలం ఒక విద్యాసంస్థ మాత్రమే కాదని, రాబోయే వేల సంవత్సరాల పాటు ప్రకృతి మాతకు, సకల జీవరాశికి సేవ చేసే ఒక నిరంతర 'వారసత్వ యజ్ఞం' అని

మిగతా 6లో

## క్లీన్ ఎనర్జీలో సిద్దిపేట నమూనా

రూ.700 కోట్లతో బయో గ్యాస్ ప్రాజెక్టు.. గ్రామాలే ఇంధన కేంద్రాలుగా మారాలి
1400 మందికి ఉపాధి కల్పనే లక్ష్యం.. ప్లాంట్ శంకుస్థాపనలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**సిద్దిపేట, మహా:** స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తిలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా నిలిపే దిశగా ప్రభుత్వం అడుగులు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం నర్మెట్ట వేదికగా ఒక బృహత్తర ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. సుమారు రూ. 700 కోట్ల భారీ పెట్టుబడితో 'జునో జౌల్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మిగతా 6లో

## అమీన్‌పూర్‌లో ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

- 861 ఎకరాలకు పకడ్బందీగా ఫెన్సింగ్
- యుద్ధ ప్రాతిపదికన హైడ్రా ఆపరేషన్
- భరోసా ఇస్తున్న కూల్చివేతలు

**హైదరాబాద్, మహా:** అమీన్‌పూర్ పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించేందుకు హైడ్రా చేపట్టిన బృహత్తర ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ, ఆదివారం కూడా యుద్ధ ప్రాతిపదికన సాగింది. సుమారు 861 ఎకరాల విస్తీర్ణంలోని ఖాళీ ప్రభుత్వ భూములకు రక్షణ కవచంలా ఫెన్సింగ్ నిర్మించే పనులు దాదాపు పూర్తి కావచ్చాయి.

మిగతా 4లో





# వైద్య ఆవిష్కరణల్లో కొత్త ఒరవడి

## డాక్టర్ ప్రత్యూష తోటంకు ఎఎన్ఎన్ మహా పురస్కారం

### గ్లోబల్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ స్టార్టప్ 2026గా ఎంపిక

**హైదరాబాద్, మహా:** గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ స్టార్టప్ ద్వారా వైద్య రంగంలో వినూత్న మార్పులు తీసుకొస్తున్న డాక్టర్ ప్రత్యూష తోటంకు ప్రతిష్టాత్మక ఎఎన్ఎన్ మహా అవార్డ్ లభించింది. . వైద్య రంగంలో సాంకేతికతను జోడించి ఆమె చేస్తున్న ప్రయోగాలు ఎంతో మందికి మేలు చేస్తున్నాయి. ఆమె ప్రతిభను గుర్తిస్తూ ఏఎన్ఎన్ మహా హెల్త్ అండ్ బిజినెస్ అవార్డ్స్2026 ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అతిథులుగా హాజరైన కార్యక్రమంలో వీరికి అవార్డును అందజేశారు. నేటి ఆధునిక కాలంలో వైద్య సేవలను సామాన్యులకు మరింత వేగంగా, నాణ్యంగా అందించడంలో ఆమె వినూత్న స్టార్టప్ ఎంతో తోడ్పడుతోంది. ఆమె సాధించిన ఈ విజయం అభినందనీయం.



# వల్లారపు సురేష్‌కు ఉత్తమ బిజినెస్ లీడర్ అవార్డు

**హైదరాబాద్, మహా:** గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ స్టార్టప్ ద్వారా వైద్య రంగంలో వినూత్న మార్పులు తీసుకొస్తున్న డాక్టర్ ప్రత్యూష తోటంకు ప్రతిష్టాత్మక ఎఎన్ఎన్ మహా అవార్డ్ లభించింది. . వైద్య రంగంలో సాంకేతికతను జోడించి ఆమె చేస్తున్న ప్రయోగాలు ఎంతో మందికి మేలు చేస్తున్నాయి. ఆమె ప్రతిభను గుర్తిస్తూ ఏఎన్ఎన్ మహా హెల్త్ అండ్ బిజినెస్ అవార్డ్స్2026 ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అతిధులుగా హాజరైన కార్యక్రమంలో వీరికి అవార్డును అందజేశారు. నేటి ఆధునిక కాలంలో వైద్య సేవలను సామాన్యులకు మరింత వేగంగా, నాణ్యంగా అందించడంలో ఆమె వినూత్న స్టార్టప్ ఎంతో తోడ్పడుతోంది. ఆమె సాధించిన ఈ విజయం అభినందనీయం.



# డాక్టర్ సింగిరెడ్డి రాజశ్రీకి ఎఎన్ఎన్ మహా అవార్డ్

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతులమీదుగా ప్రధానం

**హైదరాబాద్, మహా:** వైద్యం అంటే కేవలం రోగాన్ని నయం చేయడం మాత్రమే కాదు, రోగికి మానసిక ధైర్యాన్ని నూరిపోస్తూ వారిలో జీవించాలనే కాంక్షను పెంచడం. అటువంటి ఉన్నతమైన ఆశయంతో జనరల్ మెడిసిన్ విభాగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ సింగిరెడ్డి రాజశ్రీని 'బెస్ట్ డాక్టర్ ఆఫ్ జనరల్ మెడిసిన్' అవార్డు వరించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఏఎన్ఎం మహా అవార్డ్స్ 2026 వేడుకల్లో ఆమెను ఘనంగా సత్కరించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డులు అందజేశారు. మహిళల ఆరోగ్యం, పౌష్టికాహార లోపం వంటి అంశాలపై ఆమె చేస్తున్న కృషి అభినందనీయం. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, నిరంతరం ప్రజారోగ్యం కోసం పాటుపడతానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆమె సేవలు వైద్య రంగానికే వన్నె తెచ్చేలా ఉన్నాయని సభలోని ప్రముఖులు కొనియాడారు.




# ఆభరణాల రంగంలో అగ్రగామి..

## 'మానేపల్లి'కి ప్రతిష్టాత్మక పురస్కారం

**హైదరాబాద్, మహా:** కొన్ని దశాబ్దాలుగా నాణ్యతకు, నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ప్రముఖ ఆభరణాల సంస్థ 'మానేపల్లి జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్'కు ఏఎన్ఎం మహా అవార్డ్స్ 2026లో అరుదైన గౌరవం దక్కింది. వాణిజ్య రంగంలో, ముఖ్యంగా జ్యువెలరీ రిటైల్ విభాగంలో ఆ సంస్థ కనబరుస్తున్న అద్భుతమైన ప్రతిభను గుర్తిస్తూ ' ఎక్సలెన్స్ ఇన్ జ్యువెలరీ రిటైల్'2026 అవార్డును అందజేశారు. హైదరాబాద్‌లోని కత్రియ హోటల్ వేదికగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అతిధులుగా హాజరైన ఈ కార్యక్రమంలో మానేపల్లి ప్రతినిధులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం వ్యాపారం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతతో కూడిన వాణిజ్య విలువలను పాటిస్తున్నందుకు ఈ సంస్థను నిర్వాహకులు కొనియాడారు.



# డిజిటల్ విప్లవానికి సారథి

## పి. వేణు ప్రసాద్‌కు డిజిటల్ ఇన్ఫ్రా విజనరీ పురస్కారం

**హైదరాబాద్, మహా:** సమాచార సాంకేతిక యుగంలో ఇంటర్నెట్ సౌకర్యాన్ని మారుమూల ప్రాంతాలకు సైతం చేరువ చేస్తున్న 'టిఫైబర్' మేనేజింగ్ డైరెక్టర్ పి. వేణు ప్రసాద్‌ను ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026లో విశిష్ట గౌరవం వరించింది. డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపుతున్న అద్భుతమైన విజన్‌ను గుర్తిస్తూ 'ఉత్తమ డిజిటల్ ఇన్ఫ్రా విజనరీ' అవార్డును ప్రదానం చేశారు. ఏప్రిల్ 11న హైదరాబాద్‌లోని కత్రియ హోటల్‌లో జరిగిన ఈ వేడుకలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతులమీదుగా వేణు ప్రసాద్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రభుత్వ ప్రాజెక్టులను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తూ, డిజిటల్ తెలంగాణ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. వేణు ప్రసాద్ సారథ్యంలో టిఫైబర్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ హైస్పీడ్ బ్రాడ్‌బాండ్ కనెక్టివిటీని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ డిజిటల్ విప్లవం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం మరియు ఇతర ప్రభుత్వ సేవలు మరింత వేగంగా ప్రజలకు అందుతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నెట్‌వర్క్ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, ప్రతి పౌరుడినీ డిజిటల్ ప్రపంచంలో భాగస్వామిని చేయడమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఆయన చేస్తున్న ఈ కృషి సమాజ అభివృద్ధిలో ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని సభలోని మేధావులు ప్రశంసించారు.



# సోమిశెట్టి రామ తులసికి ఇన్‌స్పిరేషనల్ లీడర్ అవార్డు

## స్థిరాస్తి రంగంలో మహిళా శక్తి

**హైదరాబాద్, మహా:** పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉండే రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుని, ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు సోమిశెట్టి రామ తులసి. ఆమె కనబరుస్తున్న ప్రతిభను గుర్తిస్తూ ఏఎన్ఎం మహా అవార్డ్స్ 2026లో 'ఉమెన్ ఇన్‌స్పిరేషనల్ లీడర్ ఇన్ రియల్ ఎస్టేట్' అవార్డును అందజేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ దత్తాత్రేయ ముఖ్య అతిధులుగా హాజరైన కార్యక్రమవలో ఆమె అవార్డును స్వీకరించారు. వ్యాపార రంగంలో నిజాయితీ, కష్టమర్ల నమ్మకం మరియు సామాజిక బాధ్యతతో ఆమె చేస్తున్న కృషి ఈ పురస్కారానికి దారి తీసింది. ఒక మహిళగా ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, విజయవంతమైన నాయకురాలిగా ఆమె ఎదిగిన తీరు ప్రశంసనీయం. రామ తులసి గారు కేవలం స్థిరాస్తి అమ్మకాలు, కొనుగోళ్లకే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సు కోరుకునే పారిశ్రామికవేత్తగా కూడా గుర్తింపు పొందారు. ఆమె చేపట్టిన పలు ప్రాజెక్టులు పర్యావరణ హితంగా, వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతను తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. తన విజయ ప్రస్థానంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని కోరుకునే ఆమె, అనేక మంది యువతులకు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నారు. ఈ పురస్కారం తన కష్టానికి దక్కిన గుర్తింపు అని, భవిష్యత్తులో మరిన్ని భారీ ప్రాజెక్టుల ద్వారా రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త దిశను చూపిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మహిళలు అనుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని ఆమె తన ప్రయాణం ద్వారా నిరూపించారు. టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్ ద్వారా ఆమె అవార్డును స్వీకరించారు.




# నూతన రూపానికి చిరునామా

## డాక్టర్ ఆర్. అనిరుధ్ కుమార్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

**హైదరాబాద్, మహా:** వైద్య రంగంలో రూపానికీ, స్వస్థతకూ మధ్య వారధిగా నిలుస్తున్న ప్రముఖ ఈఎన్టీ నిపుణులు డాక్టర్ ఆర్. అనిరుధ్ కుమార్‌ను 'ఉత్తమ రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్' అవార్డుతో గౌరవించారు. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 వేడుకల్లో భాగంగా ఆయనకు ఈ సత్కారం జరిగింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముఖ్యంగా ముక్కు, గొంతు మరియు చెవి సంబంధిత సమస్యలతో పాటు, ప్రమాదాల వల్ల దెబ్బతిన్న ముఖ భాగాలను పునర్నిర్మించే శస్త్రచికిత్సల్లో ఆయనకు అపారమైన నైపుణ్యం ఉంది. రోగుల సహజ రూపాన్ని తిరిగి తీసుకురావడంలో ఆయన చూపుతున్న ప్రతిభ అసాధారణం. డాక్టర్ అనిరుధ్ కుమార్ కేవలం ఒక సర్జన్‌గా మాత్రమే కాకుండా, రోగుల ఆత్మవిశ్వాసాన్ని పెంచే మార్గదర్శిగా కూడా పని చేస్తున్నారు. క్లిష్టమైన సర్జరీలను అత్యంత సులభంగా, ఖచ్చితత్వంతో నిర్వహించడంలో ఆయనకు మంచి పేరు ఉంది. ఆధునిక మైక్రో సర్జరీ విధానాలను అనుసరిస్తూ, రోగులకు తక్కువ కాలంలోనే ఉపశమనం కలిగిస్తున్నారు. వైద్య వృత్తిలో ఆయన కనబరుస్తున్న అంకితభావం, రోగుల పట్ల చూపే నిబద్ధత ఈ పురస్కారానికి కారణమయ్యాయి. తన వద్దకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన చికిత్స అందించడమే పరమావధిగా భావించే ఆయన, ఈ అవార్డును తన వృత్తికి లభించిన అతిపెద్ద గౌరవంగా భావిస్తున్నారు. వైద్య పరిశోధనల్లో కూడా ఆయన చురుగ్గా పాల్గొంటూ, నూతన చికిత్సా విధానాలను కనిపెట్టడంలో కృషి చేస్తున్నారు. ఆయన సేవలు ఇలాగే కొనసాగాలని, మరెందరో రోగులకు ఆయన ద్వారా మేలు జరగాలని అతిథులు కోరారు.




# డిజిటల్ మార్కెటింగ్ రంగంలో అగ్రగామి

## త్రిభా అధినేత మురళి కొమ్మినేనికి ప్రతిష్టాత్మక అవార్డు

**హైదరాబాద్, మహా:** వ్యాపార ప్రపంచం ఇప్పుడు డిజిటల్ మయంగా మారింది. సంస్థల వృద్ధిలో డిజిటల్ మార్కెటింగ్ పోషిస్తున్న పాత్రను గుర్తించి, ఆ రంగంలో అత్యుత్తమ సేవలందిస్తున్న 'త్రిభా డిజిటల్ సొల్యూషన్స్') మేనేజింగ్ డైరెక్టర్ మురళి కొమ్మినేనిని ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ లో 'ఉత్తమ డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీ' అవార్డుతో గౌరవించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతులమీదుగా మురళి కొమ్మినేని బెస్ట్ డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీ ఆఫ్ ఇయర్ అవార్డును అందుకున్నారు. మురళి కొమ్మినేని నాయకత్వంలో త్రిభా డిజిటల్ సొల్యూషన్స్ వందలాది సంస్థలకు వ్యూహాత్మక మార్కెటింగ్ సలహాలను అందిస్తూ, వాటి బ్రాండ్ విలువను పెంచడంలో విజయవంతమైంది. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకు మరియు వైద్య సంస్థలకు డిజిటల్ వేదికలపై సరైన గుర్తింపు వచ్చేలా ఆయన రూపొందించే వ్యూహాలు ఎంతో ప్రభావవంతంగా ఉంటున్నాయి. నిరంతరం మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా వినూత్న మార్గాలను అన్వేషించడంలో ఆయన సిద్ధహస్తులు. ఈ అవార్డు తన బృందం చేసిన కృషికి లభించిన గుర్తింపు అని, భవిష్యత్తులో డిజిటల్ రంగంలో మరిన్ని మైలురాళ్లను అధిగమిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# బెస్ట్ డెంటల్ హాస్పిటల్ గా ది టూత్ స్టోరీ

## డాక్టర్ కొత్తపల్లి సాయి వివేక్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

**హైదరాబాద్, మహా:** ముఖ వర్చస్సులో అందమైన చిరునవ్వుకు దంతాల ఆరోగ్యం ఎంతో ముఖ్యం. దంత వైద్య రంగంలో అత్యాధునిక చికిత్సలను అందిస్తూ, రోగులలో నమ్మకాన్ని నింపుతున్న 'ది టూత్ స్టోరీ డెంటల్ క్లినిక్'కు బెస్ట్ డెంటల్ హాస్పిటల్ ఇన్ తెలంగాణ పురస్కారం దక్కింది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొత్తపల్లి సాయి వివేక్ దంపతులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతులమీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 వేడుకల్లో భాగంగా ఆయనను ఘనంగా గౌరవించారు. దంత సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న నైపుణ్యం మరియు ఆస్పత్రి సేవలు, అంకితభావం అభినందనీయం. డాక్టర్ సాయి వివేక్ తన క్లినిక్ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన దంత వైద్య సేవలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చారు. ఇంప్లాంట్లు, కాస్మెటిక్ డెంటిస్ట్రీ మరియు ఇతర సంక్లిష్టమైన దంత శస్త్రచికిత్సల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. రోగుల పట్ల ఆయన చూపే ఆప్యాయత, చికిత్సలో పాటించే ఖచ్చితత్వం ఈ పురస్కారానికి ప్రధాన కారణమయ్యాయి. కేవలం చికిత్స మాత్రమే కాకుండా, నోటి ఆరోగ్య పరిరక్షణపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ అవార్డు తన వృత్తికి లభించిన అతిపెద్ద గుర్తింపు అని, మరింత ఉత్సాహంతో రోగులకు సేవలందిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ది టూత్ స్టోరీ డెంటల్ అందిస్తున్న సేవలకు బెస్ట్ ర్యాంకింగ్ లభించింది. తెలంగాణలోనే అత్యుత్తమ డెంటల్ హాస్పిటల్ గా ఎంపికైంది.

ANN తెలుగు
మహా పత్రిక
03
సోమవారం, తిరుపతి | 13-04-2026 | జనరల్ వార్తలు | GENERAL NEWS
WWW.MAHAADAILY.COM



# వెల్తీ చక్రధర్‌కు 'ఉత్తమ బిజినెస్' పురస్కారం

**మ్యూచువల్ ఫండ్స్ & పీఎంఎస్ రంగంలో విశేష సేవలకు గుర్తింపు..**

**ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ -2026 ప్రదానం**

**హైదరాబాద్, మహా:** మ్యూచువల్ ఫండ్స్ మరియు పీఎంఎస్ రంగంలో ప్రముఖులైన వెల్తీ చక్రధర్‌ను ప్రతిష్టాత్మక 'ఉత్తమ బిజినెస్ అవార్డు2026' వరించింది. ఆర్థిక సేవల రంగంలో ఆయన కనబరుస్తున్న అసాధారణ అంకితభావం, వృత్తిపరమైన నైపుణ్యం మరియు వినియోగదారులకు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు.హైదరాబాద్‌లోని కత్రియా హోటల్ అండ్ టవర్స్‌లో ఏప్రిల్ 11న నిర్వహించిన 'ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026' వేడుకలో ఈ అవార్డును ఘనంగా ప్రదానం చేశారు. ఏఎన్ఎన్ తెలుగు, అమ్మ న్యూస్ నెట్‌వర్క్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చక్రధర్‌కు 'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్'ను అందజేశారు. పెట్టుబడిదారులకు సరైన దిశానిర్దేశం చేస్తూ, వారి ఆర్థిక సుస్థిరత కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని నిర్వాహకులు ఈ సందర్భంగా కొనియాడారు. వృత్తి పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత , సమాజ హితం కోరే ఆయన ఆలోచనలు ఎంతో మంది జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. వెల్తీ చక్రధర్‌కు ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు ఆర్థిక నిపుణులు, ప్రముఖులు , ఆయన ఆత్మీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# గోసుకొండ శ్రీశైలంకు 'ఉత్తమ బిజినెస్ లీడర్' పురస్కారం

**వ్యాపార రంగంలో అసాధారణ ప్రతిభకు గుర్తింపు**

**.. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ -2026 ప్రదానం**

**హైదరాబాద్, మహా:** ఫార్చ్యూన్ గ్లోబల్ ఎలివేటర్స్ అధినేత గోసుకొండ శ్రీశైలంను ప్రతిష్టాత్మక 'ఉత్తమ బిజినెస్ లీడర్ అవార్డు2026' వరించింది. వ్యాపార నిర్వహణలో ఆయన కనబరుస్తున్న అసాధారణ అంకితభావం, వృత్తిపరమైన నైపుణ్యం , సమాజ సేవలో ఆయన పాలుపంచుకుంటున్న తీరును గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని కత్రియా హోటల్ అండ్ టవర్స్‌లో నిర్వహించిన 'ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026' వేడుకకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయలు అతిథులుగా హాజరయ్యారు. ఏఎన్ఎన్ తెలుగు ,మహా పత్రిక నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోసుకొండ శ్రీశైలంకు 'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్'ను అందజేశారు. తన వ్యాపార సామర్థ్యంతో వినూత్న ప్రమాణాలు నెలకొల్పడమే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని నిర్వాహకులు ఈ సందర్భంగా కొనియాడారు. వృత్తి పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత , సమాజ హితం కోరే సేవా దృక్పథం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గోసుకొండ శ్రీశైలంకు ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు , ఆయన ఆత్మీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కాసర్ల నాగేందర్ రెడ్డికి 'ఉత్తమ ఎన్ఆర్ఐ' పురస్కారం

**సామాజిక సేవలో విశేష కృషికి గుర్తింపు..**

**ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ -2026 ప్రదానం**

**హైదరాబాద్, మహా:** ప్రముఖ ఎన్ఆర్ఐ కాసర్ల నాగేందర్ రెడ్డిని ఏఎన్ఎన్ ప్రతిష్టాత్మక 'ఉత్తమ ఎన్ఆర్ఐ అవార్డు2026' వరించింది. సామాజిక సేవ , ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఆయన కనబరుస్తున్న అసాధారణ అంకితభావం, నిరంతర శ్రమ మరియు సమాజం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు.హైదరాబాద్‌లోని కత్రియా హోటల్ అండ్ టవర్స్‌లో ఏప్రిల్ 11న నిర్వహించిన 'ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026' వేడుకలో ఈ అవార్డును కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రదానం చేశారు. ఏఎన్ఎన్ తెలుగు , మహా పత్రిక సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగేందర్ రెడ్డికి బెస్ట్ ఎన్ ఆర్ ఐ అవార్డును అందజేశారు. విదేశాల్లో ఉంటూనే తన మాతృభూమి పట్ల మమకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో ఆయన పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులకు సాయం చేయడంలో, మరణించిన వారి దేహాలను స్వదేశాలకు పంపడంలో, ఇతర సహాయ కార్యక్రమాలు చేయడంలో నాగేందర్ రెడ్డి ముందుంటారని తెలిపారు..



# మీనా హాస్పిటల్‌కు 'బెస్ట్ హాస్పిటల్' పురస్కారం

**వైద్య సేవల్లో అత్యుత్తమ ప్రమాణాలకు గుర్తింపు..**

**డాక్టర్ సోహెబా షకూర్‌కు ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ -2026 ప్రదానం.**

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లోని ప్రముఖ వైద్య సేవా సంస్థ 'మీనా హాస్పిటల్' ప్రతిష్టాత్మక 'బెస్ట్ హాస్పిటల్ అవార్డు2026' ను కైవసం చేసుకుంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో అసాధారణ అంకితభావం, నాణ్యమైన వైద్య సేవలు , సమాజం పట్ల హాస్పిటల్ చూపుతున్న నిబద్ధతను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు.హైదరాబాద్‌లోని కత్రియా హోటల్ అండ్ టవర్స్‌లో ఏప్రిల్ 11న ఘనంగా నిర్వహించిన 'ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026' వేడుకలో మీనా హాస్పిటల్ చైర్‌పర్సన్ డాక్టర్ సోహెబా షకూర్ ఈ అవార్డును అందుకున్నారు. ఏఎన్ఎన్ తెలుగు , అమ్మ న్యూస్ నెట్‌వర్క్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమెకు 'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రదానం చేశారు. అత్యాధునిక వైద్య వసతులతో రోగులకు మెరుగైన చికిత్స అందించడంలో మీనా హాస్పిటల్ పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.వైద్య వృత్తి పట్ల డాక్టర్ సోహెబా షకూర్‌కు ఉన్న అంకితభావం , రోగుల పట్ల ఆమె చూపే కరుణా హృదయం ఎంతో మంది జీవితాల్లో సానుకూల మార్పును తీసుకువచ్చాయని ఈ సందర్భంగా కొనియాడారు. మీనా హాస్పిటల్‌కు ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు వైద్య నిపుణులు, ప్రముఖులు , రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కన్నమల రాకేష్‌కు ఉత్తమ డిజిటల్ స్ట్రాటజిస్ట్ పురస్కారం

**డిజిటల్ వ్యూహకర్తగా విశేష ప్రతిభకు గుర్తింపు**

**.. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ -2026 ప్రదానం**

**హైదరాబాద్, మహా:** ప్రముఖ డిజిటల్ వ్యూహకర్త కన్నమల రాకేష్‌ను ప్రతిష్టాత్మక 'బెస్ట్ డిజిటల్ స్ట్రాటజిస్ట్ అవార్డు2026' వరించింది. డిజిటల్ రంగంలో ఆయన కనబరుస్తున్న అసాధారణ అంకితభావం, వృత్తిపరమైన నైపుణ్యం మరియు సమాజ సేవలో ఆయన పాలుపంచుకుంటున్న తీరును గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని కత్రియా హోటల్ అండ్ టవర్స్‌లో ఏప్రిల్ 11న నిర్వహించిన 'ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026' వేడుకకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ దత్తాత్రేయ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏఎన్ఎన్ తెలుగు మరియు అమ్మ న్యూస్ నెట్‌వర్క్, మహా పత్రి సంయుక్తంగా నిర్వహించిన ఎఎన్ఎన్ మహా అవార్డుల కార్యక్రమంలో రాకేష్‌కు బెస్ట్ డిజిటల్ స్ట్రాటజిస్ట్ అవార్డును 'అందజేశారు. నేటి సాంకేతిక యుగంలో డిజిటల్ వ్యూహాల ద్వారా సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. వృత్తి పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత మరియు సమాజం పట్ల ఆయనకు ఉన్న కరుణా హృదయం ఎంతో మంది జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతున్నాయని ఈ సందర్భంగా కొనియాడారు. కన్నమల రాకేష్‌కు ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# స్వామి ముద్దంకు ప్రతిష్టాత్మక పురస్కారం

**ఏఐ, జర్నలిజం రంగంలో విశేష ప్రతిభకు గుర్తింపు**

**హైదరాబాద్, మహా:** ఆర్టిఫిషియల్ జర్నలిజం రంగంలో పరిశోధనలు , సేవలకు గాను ఏఎన్ఎన్ మహా అవార్డు స్వామి ముద్దంను వరించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అతిథులుగా హాజరైన కార్యక్రమంలో ఈ అవార్డును స్వామి ముద్దంకు అందజేశారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా, ఆనందంగా భావిస్తున్నానని, ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందించినందుకు ఏఎన్ఎన్ మహా చైర్మన్ కంది శ్రీనివాస రెడ్డి కి, అ సీఈఓ కంది రామచంద్ర రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తనను మరింత బాధ్యతతో, కట్టుబాటుతో ఏఐ ఆధారిత జర్నలిజం భవిష్యత్తు కోసం పనిచేయడానికి ప్రేరణనిస్తుందన్నారు.



# నరాల చికిత్సలో నవశకం..

**డాక్టర్ నిఖిల్ కుమార్ చొక్కంకు పురస్కారం**

వైద్య రంగంలో అంకితభావానికి గుర్తింపు..

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రదానం

**హైదరాబాద్, మహా**: వైద్య వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ, మెదడు మరియు వెన్నెముకకు సంబంధించిన సంక్లిష్ట సమస్యలను విజయవంతంగా పరిష్కరిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ నిఖిల్ కుమార్ చొక్కంకు ప్రతిష్టాత్మక 'ఏఎన్ఎన్ మహా హెల్త్ అండ్ బిజినెస్ అవార్డ్స్2026' లభించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ వేడుకలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ నిఖిల్‌కు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఎంబీబీఎస్, ఎంఎస్, ఎంసీహెచ్ (న్యూరో సర్జరీ) వంటి ఉన్నత విద్యను అభ్యసించి, గౌతమ్ న్యూరో కేర్ డైరెక్టర్‌గా మరియు థాలమస్ న్యూరోహబ్ వ్యవస్థాపకులుగా ఆయన అందిస్తున్న సేవలు అమోఘం. కేవలం చికిత్సకే పరిమితం కాకుండా, ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో ఆయన కనబరుస్తున్న నైపుణ్యం ఎందరో రోగులకు పునర్జన్మను ప్రసాదిస్తోంది. ఈ పురస్కారం ఆయన వృత్తిపరమైన నిబద్ధతకు నిదర్శనమని సభలో పాల్గొన్న ప్రముఖులు కొనియాడారు.

# నేత్ర వైద్యంలో వెలుగులు..

**డాక్టర్ సురేష్ అజ్మీరాకు అరుదైన గౌరవం**

**హైదరాబాద్, మహా:** నేత్ర వైద్య రంగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సేవలు అందిస్తున్న డాక్టర్ సురేష్ అజ్మీరాకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఢిల్లీలోని ప్రతిష్టాత్మక ఎయిమ్స్ నుంచి ఎండీ ఆప్తాల్మాలజీ పూర్తి చేసిన ఆయన, ప్రస్తుతం మాదీనగూడలోని అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్‌లో కార్నియా, క్యాటరాక్ట్ మరియు రిఫ్రాక్టివ్ శస్త్రచికిత్స విభాగ అధిపతిగా పనిచేస్తున్నారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వేలాది మందికి ఆధునిక లేజర్ చికిత్సల ద్వారా దృష్టిని ప్రసాదిస్తున్న ఆయన కృషిని గుర్తిస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ అవార్డును అందజేశారు. వైద్య శాస్త్రంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ, రోగులకు తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాలను అందించడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ అందజేసిన ఈ అవార్డు వైద్య రంగానికి మరింత స్ఫూర్తినిస్తుందని మంత్రి ప్రశంసించారు.

# శస్త్రచికిత్స రంగంలో అధునాతన విప్లవం

**డాక్టర్ రఘుతేజకు 'ఉత్తమ సర్జన్' అవార్డు**

**హైదరాబాద్, మహా:** ఆధునిక వైద్య శాస్త్రంలో శస్త్రచికిత్స విభాగం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. రోగికి తక్కువ నొప్పి, త్వరగా కోలుకునే అవకాశం కల్పించే లాపరోస్కోపిక్ మరియు లేజర్ చికిత్సల్లో అసాధారణ నైపుణ్యం కలిగిన డాక్టర్ రఘుతేజను 'ఉత్తమ లేజర్ అండ్ లాపరోస్కోపిక్ సర్జన్' అవార్డుతో సత్కరించారు. ఏఎన్ఎం మహా అవార్డ్స్ 2026లో భాగంగా ఆయనకు ఈ గౌరవం దక్కింది. శస్త్రచికిత్స అంటే భయపడే రోగులకు తన ఆధునిక వైద్య విధానాలతో భరోసా కల్పిస్తున్నారు డాక్టర్ రఘుతేజ. ఆయన చేసిన వేలాది సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు రోగుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి.



# ఇంటర్వెన్షనల్ రేడియాలజీలో నవ శకం..

**డాక్టర్ సహెరిష్ ఖాన్‌కు గుర్తింపు**

శస్త్రచికిత్స లేకుండానే నయం చేసే పద్ధతి..

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం

**హైదరాబాద్, మహా:** అత్యంత క్లిష్టమైన వైద్య ప్రక్రియల్లో ఒకటైన ఇంటర్వెన్షనల్ రేడియాలజీలో విశేష నైపుణ్యం కలిగిన డాక్టర్ సహెరిష్ ఖాన్‌ను 'ఏఎన్ఎం మహా' అవార్డు వరించింది. బ్లిస్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్న ఆమె, తన విభాగంలో కనబరుస్తున్న నైపుణ్యానికి గాను ఏఎన్ఎన్ మహా హెల్త్ అండ్ బిజినెస్ అవార్డ్స్2026 విజేతగా నిలిచారు. నగరంలో నిర్వహించిన ఈ వేడుకలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆమెకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. సాంకేతికతను వైద్యంతో మిళితం చేయడంలో డాక్టర్ సహెరిష్ తనదైన ముద్ర వేశారు. శస్త్రచికిత్స అవసరం లేకుండానే రేడియాలజీ పద్ధతుల ద్వారా రోగులకు త్వరితగతిన ఉపశమనం కలిగిస్తున్న ఆమె కృషి అభినందనీయం. రోగుల పట్ల ఆమె చూపే కరుణ, వృత్తి పట్ల ఉన్న నిబద్ధతే ఆమెను ఈ పురస్కారానికి అర్హురాలిగా చేశాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



# క్యాన్సర్ నివారణలో అలుపెరగని పోరాటం..

**డాక్టర్ ఉదయ్ చవాన్‌కు గౌరవం**

సర్జికల్ ఆంకాలజీలో అద్భుత ప్రతిభ.. ప్రతిష్టాత్మక పురస్కారంతో సన్మానం

**హైదరాబాద్, మహా:** భయంకరమైన క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో డాక్టర్ ఉదయ్ చవాన్ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవి. ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు లాపరోస్కోపిక్ సర్జన్‌గా ఆయనకు విశేష అనుభవం ఉంది. ప్రస్తుతం ఆయన మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ క్యాన్సర్ బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ఆయన నిరంతర కృషిని గుర్తిస్తూ ఏఎన్ఎం మహా హెల్త్ అండ్ బిజినెస్ అవార్డ్స్2026 ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆయనను పురస్కారంతో సత్కరించారు. ఎంఎస్, ఎంసీహెచ్ వంటి ఉన్నత డిగ్రీలు సాధించి, ఆధునిక లాపరోస్కోపిక్ పద్ధతుల ద్వారా క్యాన్సర్ బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపుతూ, వారిని మళ్ళీ ఆరోగ్యవంతులుగా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.

# మౌనమైన మధుర గాత్రం

## సంగీత సరస్వతి ఆశా భోంస్లే కన్నుమూత.. ఏడు దశాబ్దాల స్వర ప్రస్థానం ముగిసింది

## భారతీయ సంగీతానికి తీరని లోటు.. పోరాట పటిమకు చిరునామా 'ఆశ'మ్మ



**ముంబై, మహా:** భారతీయ చలనచిత్ర సంగీత చరిత్రలో ఒక అద్భుత శకం ముగిసింది. తన మధుర గాత్రంతో ఏడు దశాబ్దాల పాటు శ్రోతలను మంత్రముగ్ధులను చేసిన లెజెండరీ గాయని, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ఆశా భోంస్లే (92) ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, శనివారం తీవ్రమైన ఛాతి ఇన్ఫెక్షన్ మరియు నీరసంతో ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిస్థితి విషమించి, గుండెపోటు రావడంతో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆమె తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె మరణవార్త తెలియగానే సంగీత ప్రపంచం ఒక్కసారిగా మూగబోయింది. ఆశా భోంస్లే ప్రస్థానం కేవలం పాటలకే పరిమితం కాలేదు; అది ఒక అలుపెరుగని పోరాటం. 1933 సెప్టెంబర్ 8న మహారాష్ట్రలోని సాంగ్లీలో జన్మించిన ఆశ, తొమ్మిదేళ్ల ప్రాయంలోనే తండ్రిని కోల్పోయారు. అప్పటికే గాయనిగా ఎదుగుతున్న తన సోదరి లతా మంగేష్కర్‌కు తోడుగా, కుటుంబ బాధ్యతలను పంచుకుంటూ చిన్న వయసులోనే గాన ప్రయాణాన్ని మొదలుపెట్టారు. శాస్త్రీయ సంగీతం, గజల్స్, జానపద గీతాల నుంచి పాప్ సంగీతం వరకు ఆమె చేయని ప్రయోగం లేదు. 1948లో 'సావన్ ఆయా' పాటతో మొదలైన ఆమె ప్రస్థానం, దాదాపు 16 వేలకు పైగా పాటలతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకునే వరకు నిరంతరాయంగా సాగింది. ఆమె వ్యక్తిగత జీవితం ఒక వడ్డించిన విస్తరి కాదు, అడుగడుగునా కన్నీటి గాథలే. కేవలం 16 ఏళ్ల వయసులో తన సోదరి లతా మంగేష్కర్ వ్యతిరేకించినప్పటికీ, గణపత్ రావ్ భోంస్లేను వివాహం చేసుకుని ఇంటి నుంచి బయటకు వచ్చారు. అయితే, ఆ ప్రేమ వివాహం ఆమెకు చేదు అనుభవాలనే మిగిల్చింది. అత్తింటి వారి వేధింపులు, భర్త హింసను భరిస్తూ ఒకానొక దశలో ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారు. కానీ, గర్భంలో పెరుగుతున్న బిడ్డ కోసం ఆ ఆలోచనను విరమించుకుని, ధైర్యంగా ఒంటరి పోరాటం చేశారు. 1960లో భర్త నుంచి విడిపోయిన తర్వాత, పిల్లల బాధ్యతను మోస్తూనే సంగీత సామ్రాజ్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకున్నారు.

హిందీతో పాటు తెలుగు, తమిళం, మరాఠీ, బెంగాలీ, రష్యన్ వంటి 20కి పైగా భాషలలో ఆమె తన గాత్రాన్ని అందించారు. ఆమె పాడిన 'దమ్ మారో దమ్' వంటి వెస్ట్రన్ శైలి పాటలు యువతను ఉర్రూతలూగిస్తే, 'ఉమ్రావ్ జాన్' లోని గజల్స్ విద్వత్తుకు నిదర్శనంగా నిలిచాయి. భారత ప్రభుత్వం ఆమెను పద్మవిభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది. ఆమె మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆమె మధుర గాత్రం తరతరాల వరకు సంగీత ప్రియుల హృదయాల్లో నిలిచి ఉంటుందని నివాళులర్పించారు. అమితాబ్ బచ్చన్ వంటి ప్రముఖులు సైతం భారతీయ సంగీతం తన స్వరాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆమె భౌతికకాయాన్ని ముంబైలోని నివాసంలో అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు శివాజీ పార్క్‌లో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆమె కుమారుడు ఆనంద్ భోంస్లే తెలిపారు. తన పాటలతో కోట్లాది మందిలో స్ఫూర్తిని నింపిన ఆ గాన సరస్వతి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె గాత్రం విశ్వవ్యాప్తంగా చిరస్థాయిగా మారుమోగుతూనే ఉంటుంది.

## ఆశా భోంస్లే మృతికి ప్రధాని మోదీ ఘన నివాళి

### భారతీయ సంగీతంలో ఒక అద్భుత శకం ముగిసింది

### ఆమె పాటలు తరతరాలకు స్ఫూర్తిదాయకం: నరేంద్ర మోదీ




**ఢిల్లీ, మహా:** భారతీయ సంగీత ప్రపంచంలో అత్యంత ప్రతిభావంతమైన, బహుముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందిన దిగ్గజ గాయని ఆశా భోంస్లే మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం ఒక ఐకానిక్ వాయిస్‌ను కోల్పోయిందని, ఆమె మరణం భారతీయ కళాకారులకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది సంగీత ప్రియులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, ఆశా భోంస్లే గారితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగభరితమైన నివాళి అర్పించారు.ఎనిమిది దశాబ్దాలకు పైగా సాగిన ఆమె అసాధారణ సంగీత ప్రస్థానం మన సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసిందని ప్రధాని కొనియాడారు. హృదయాన్ని హత్తుకునే శ్రావ్యమైన మధుర గీతాలైనా, ఉర్రూతలూగించే ఉత్సాహభరితమైన స్వరాలైనా.. ఆమె గొంతులో ఒక అద్భుతమైన మహత్తు దాగి ఉండేదని ఆయన ప్రశంసించారు. కాలంతో సంబంధం లేకుండా, ఏ తరానికైనా ఆమె పాటలు నిరంతరం శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తాయని, సంగీత చరిత్రలో ఆమె ఒక అజరామరమైన ముద్ర వేశారని పేర్కొన్నారు. గతంలో ఆమెతో జరిపిన సంభాషణలు, ముఖాముఖి సమావేశాలు తనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, ఆ మధుర జ్ఞాపకాలను తాను ఎల్లప్పుడూ పదిలపరచుకుంటానని వెల్లడించారు. ఈ క్లిష్ట సమయంలో ఆమె కుటుంబ సభ్యులకు, అసంఖ్యాక అభిమానులకు, సంగీత లోకానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆశా భోంస్లే గారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె గాత్రం తరతరాల వరకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని, ప్రజల దైనందిన జీవితాల్లో ఆమె పాటలు చిరస్థాయిగా ప్రతిధ్వనిస్తూనే ఉంటాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఒక మహోన్నత గాయనిగా మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన అంబాసిడర్‌గా ఆమె సేవలు చిరస్మరణీయమని ఆయన అక్షర నివాళి అర్పించారు.



# వేయి యుద్ధాల విజేత

**ఆమె పాడటానికి పోరాడింది. జీవించడానికి పోరాడింది. 'సింగిల్ మదర్'గా పిల్లల్ని పెంచడానికి పోరాడింది. తన కంటే వయసులో చిన్నవాడైన వ్యక్తిని రెండో వివాహం చేసుకొని లోకంతో పోరాడింది. పాటకు చిరునామాగా ఎదిగిన సొంత అక్కను ఎదిరించి తన ఉనికి చాటుకోవడానికి పోరాడింది. ఆశా భోంస్లే తన అంతిమ శ్వాస వరకూ పోరాడుతూనే ఉంది. ప్రతి యుద్ధాన్ని గెలుస్తూనే ఉంది. ఆమె జీవితం అసామాన్యం. ఆమెకే సాధ్యం.**



తన సొంత అక్క లతా మంగేష్కర్ లానే ఆశా భోంస్లేకు కూడా చదువు లేదు. షోలాపూర్‌లో వీరి కుటుంబం ఉన్నప్పుడు ఎలిమెంటరీ స్కూల్ ఫీజ్ కట్టలేక అక్కచెల్లెళ్లు ఇద్దరూ బడికి వెళ్లడం మానేశారు. నలుగురు అక్కచెల్లెళ్లు లత, ఆశ, ఉష, మీన... ఒక తమ్ముడు హృదయనాథ్... మొత్తం అయిదుగురు సంతానం. తమ్ముడు శారీరకంగా బలహీనుడు. తండ్రి దీనానాథ్ మరణానంతరం కుటుంబాన్ని మోయాల్సిన భారం లత తీసుకుంది. బొంబైలో చాలీ చాలని జీవితం మొదలైంది. ఆ సమయంలోనే ఆశాకు ఇంట్లో ఉక్కపోత మొదలైంది. ఆశా భోంస్లేది తన అక్కలాగా ఒద్దిక స్వభావం కాదు. స్వేచ్ఛ, సాహసం, తెగింపు ఆమె సొంతం. ఆకాశానికి తొందరగా ఎగిరి ఏమేమి వింతలున్నాయో చూద్దామని కోరిక. ఆ కోరిక ఆమెను తన కంటే వయసులో 20 ఏళ్లు పెద్దవాడైన గణ్‌పత్‌రావు భోంస్లేతో ప్రేమ వివాహం చేసుకునేలా ప్రేరేపించింది. గణ్‌పత్‌రావు అప్పుడప్పుడే సంగీతంలో ఎదుగుతున్న లతా మంగేష్కర్‌కు మేనేజర్. ఈ పెళ్లి లతాను శరాఘాతంగా తాకింది. మంగేష్కర్ కుటుంబ పరువు గంగలో కలిసిందని లతాకు అనిపించింది. ఈ పెద్ద సంసారంలో నుంచి బయటపడే వాకిలి దొరికిందని ఆశా భావించింది. కాని ఈ నిర్ణయం ఆశాను జీవితాంతం వెంటాడింది. అత్తగారింటిలో నానా బాధలు పడింది. చిన్న వయసులో ఇద్దరు పిల్లల్ని కని, ఆ తర్వాత మూడోసారి గర్భంతో ఉండగా ఇక ఆత్మహత్య చేసు కోలేక ఇంటి నుంచి పారిపోయింది. అయితే లత ఆమెను అడుగు పెట్టనివ్వలేదు. సినిమా రంగం ఇంకా ఆమెను గుర్తించనే లేదు. 18 ఏళ్లు కూడా నిండని గాయని, ముగ్గురు పిల్లల తల్లి, సినిమా రంగంలో నిలదొక్కుకోవాలి. ఆశా తన పోరాటం మొదలెట్టింది.

### క్లబ్ సాంగ్స్ కనికరం

ఆ రోజుల్లో 'వ్యక్తిత్వం' చాలా ప్రధానం. హీరోయిన్ వ్యక్తిత్వం, ఆమెకు పాడే గాయని వ్యక్తిత్వం పాత్రను బట్టి, పాటను బట్టి వెల్లడి అవుతాయి. హీరోయిన్ కు లతా మంగేష్కర్ పాడేది. అవి 'వ్యక్తిత్వం' ఉన్న పాటలు. కాని వేంప్‌లు ఉంటారు. వాళ్లకు ఎవరు పాడాలి? ఆశా భోంస్లేకు పిలుపు వచ్చింది. అలాంటి పాటలు పాడితే లోకం ఏమనుకుంటుంది? బతకడానికి దోవ చూపని లోకం ఏమనుకుంటే ఏమిటి... అని ఆశా రంగంలోకి దిగింది. 'ముడ్ ముడ్ కే నా దేఖ్ ముడ్ ముడ్ కే' ('శ్రీ 420')లో నాదిరా పాట గుర్తు ఉందా? అది ఆశా పాడింది. అప్పుడే అదృష్టవశాత్తు హెలెన్ రంగ ప్రవేశం చేసింది. ఆమె డాన్సింగ్ గర్ల్. ఆమెకు సరిపడా డాన్సింగ్ వాయిస్ కావాలి. ఆశా భోంస్లే ఈ అవకాశాన్ని అందుకుంది. ఆశా ఫీల్డ్‌లో నిలవడానికి హెలెన్ డాన్స్, హెలెన్ డాన్స్లో రాణించడానికి ఆశా గొంతు ఒకరికి ఒకరు సాయం చేసుకున్నాయి. వీళ్లిద్దరి కాంబినేషన్‌లో లెక్కలేనన్ని హిట్ పాటలు వచ్చాయి. 'పియా తూ అబ్ తో ఆజా'... ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. 'డాన్ 'లో 'అయ్ మేరా దిల్ □యార్ కా దీవానా'.... మెరుపుతీగ.

### నయ్యర్ సహకారం

ఎంత చెప్పినా ఎన్ని చేసినా సినిమా రంగం మగవారి సామ్రాజ్యం. ఇక్కడ ఎవరో ఒకరు అండగా ఉంటే తప్ప ఎదగడం కష్టం. అయితే ప్రతిభ లేకపోతే ఎవరూ అండగా నిలవరు. ఆశాకు ప్రతిభ ఉన్నా లతాకు భయపడి అవకాశాలు ఇవ్వడానికి జంకేవారు. ఆ



రోజుల్లో ఆశా కోసం నిలబడిన వాడు సంగీత దర్శకుడు ఓ.పి. నయ్యర్. లతాతో అస్సలు పాడించడానికి ఇష్టపడని ఈ మొండివాడు ఆశాకు పాటల దారులు పరిచాడు. ఆమె గొంతు చేరగల ఎత్తులకు చేర్చాడు. వీరిద్దరూ కలిసి లెక్కలేనన్ని హిట్స్ ఇచ్చారు. 'జాయియే ఆప్ కహా జాయేంగే' (మేరే సనమ్), 'మాంగ్ కే సాథ్ తుమ్హారా' (నయా దౌర్), 'ఆయియే మెహర్‌బాన్ ' (హౌరా బ్రిడ్జ్), 'ఆవో హుజూర్ తుమ్‌కో' (కిస్మత్)... ఎన్నని. 'కాశ్మీర్ కీ కలీ'లో రఫీ, ఆశాలు చేసిన మేజిక్ ఓ.పి. నయ్యర్ వల్ల సాధ్యమైందే. అయితే నయ్యర్ ఆశా ఘనతను చాటాడే తప్ప గాయనిగా ఆశా స్టేటస్ పెంచలేకపోయాడు. దానికి ఖయ్యాం కావాల్సి వచ్చింది.

### ఉమ్రావ్ జాన్ కీ అదా

ఒక ఛాలెంజింగ్ వ్యక్తిత్వం మరో ఛాలెంజింగ్ గాయనికి జీవితం ఇవ్వడం ఇండియన్ స్క్రీన్ మీదే జరిగింది. ఉమ్రావ్ జాన్ అనే 'తవాయిఫ్' (దర్బారు గాయక నర్తకి) జీవితాన్ని సినిమాగా తీసినప్పుడు ఆమెకు మేచ్ అయ్యే గొంతు ఆశాదే అని భావించాడు సంగీత దర్శకుడు ఖయ్యాం. అప్పటివరకూ గజల్స్‌ను లతా మాత్రమే పాడాలనుకునేవారు. కాని ఖయ్యాం ఆశాతో పాడించాడు. 'దిల్ చీజ్ క్యా హై ఆప్ మేరే జాన్ లీజియే'... ఉమ్రావ్ జాన్‌లో ఈ పాట ఆశాను జాతీయ గాయనిగా మార్చింది. జాతీయ పురస్కారం తెచ్చి పెట్టింది. తన సుదీర్ఘ పోరాటంతో తాను కేవలం క్లబ్ సాంగ్స్ గాయని కాదనీ ఉత్కృష్ట గాయని అని ఆశా నిరూపించింది.

### ఆర్.డి. బర్మన్ శకం

ఆ తర్వాత ఆర్.డి. బర్మన్ వచ్చి ఆశా గొంతు ఎంత వర్సటైల్‌లో లోకానికి చూపించాడు. 'తీస్రీ మంజిల్'లో 'ఆజా ఆజా మై హూ □యార్ తేరా' సంచలనం. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ఒక పాట ముళ్లు లేని గులాబి పువ్వులా శోభిస్తూనే ఉంది. అది – 'చురాలియా హై తుమ్ మేరే దిల్‌కో'. తర్వాతి రోజుల్లో వీరు పెళ్లి చేసుకున్నారు. ఈ జోడీకి గుల్జార్ తోడయ్యాక ఇంకా గొప్ప పాటలు చోటు చేసుకున్నాయి. 'మేరా కుచ్ సామాన్ ' (ఇజాజత్)... 'రోజ్ రోజ్ ఆంఖోం తలే' (జీవా)... అభిరుచి ఉన్న రసజ్ఞులను అలరిస్తూనే ఉన్నాయి. తెలుగులో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'జీవితం సప్త సాగర గీతం' ఒక మనోహర గీతం.

### పాట... వంట

స్త్రీకి ఆర్థిక స్వాతంత్రం, ఆత్మనిర్భరత ఉండాలని భావించిన ఆశా భోంస్లే గాయనిగా కొనసాగుతూనే వ్యాపార రంగంలో కూడా తన ప్రతిభ చూపింది. ఆమె స్వయంగా గొప్ప వంటగత్తె. అందుకని దేశంలోనే కాదు దుబాయ్‌లో కూడా అనేక రెస్టరెంట్‌లను ప్రారంభించింది. ఆమె అన్ని రెస్టరెంట్‌లు గొప్ప జనాదరణ □÷ందుతున్నాయి. జీవితంలో బంధాల రుచి కూడా ఉండాలని భావించిన ఆమె ఆ తర్వాతి రోజుల్లో అక్క లతాతో సయోధ్య చేసుకోగలిగింది.

### ఉత్సాహ స్వరం


జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఉన్నా ఆశా తన స్వరంలో ఉత్సాహాన్ని తప్పిపోనివ్వ లేదు. లైవ్‌షోస్ చేస్తూ ప్రపంచాన్ని చుట్టిందామె. నాటి తరంతో నేటి తరం వరకూ పని చేసింది. ఏ.ఆర్. రెహమాన్ 'రంగీలా' పాటలు సూపర్ హిట్ కావడానికి ఆశా భోంస్లే గళం ఒక కారణం. దక్షణాదిలో ఇళయరాజా సంగీతంలో చాలా పాటలు పాడిందామె. 'నా అభిమాన గాయని ఆశా' అని ఇళయరాజా చెప్పుకున్నారు. ఆయన సంగీతంలో ఆశా పాడిన 'ఓ ప్రేమా' (అశ్వమే ధం) పాట చాలా బాగుంటుంది. కృష్ణవంశీ తీసిన 'చందమామ'లో ఆశా పాట 'నాలో ఊహలకు నాలో ఊసులకు' చాలా బాగుంటుంది. ఆశా భోంస్లే జీవితం ఓటమికి వెరువకు అని చెప్తుంది. జీవన గీతాన్ని కొనసాగిస్తూ ఉండమని ఉపదేశం ఇస్తుంటుంది.

### ఆశా నోట తెలుగు పాట

ఆశా భోంస్లే హిందీలోనే కాకుండా తెలుగు, తమిళ, బెంగాలీ, కన్నడ, మలయాళం వంటి 20కి పైగా భాషల్లో సుమారు 11,000లకు పై చిలుకు పాటలు పాడారు. అంతేకాదు అన్ని పాటలు పాడినందుకుగానూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సొంతం చేసుకున్నారామె. అయితే తెలుగులో ఆమె తక్కువ పాటలు పాడినప్పటికీ అన్నీ ఆల్ టైమ్ హిట్స్‌గా నిలవడంతో ప్రేక్షకుల మనసుల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానం సొంతం చేసుకున్నారు ఆశా భోంస్లే. తెలుగులో ఎంతో మధురంగా ఆమె పాడిన పాటలు నేటికీ సంగీత ప్రియుల ప్లేలిస్టులో ఉంటాయనడం అతిశయోక్తి కాదు. మంచు మోహన్ బాబు, జయప్రద జోడీగా దాసరి నారా యణరావు దర్శకత్వం వహించిన 'పాలు-నీళ్లు' (1981) తెలుగులో ఆమెకు తొలి చిత్రం. ఈ మూవీలో 'ఇది మౌనగీతం ఒక మూగరాగం పాడింది...' అనే పాటని ఆలపించారు.

# స్వర నీరాజనం.. ఆశా కిరణం!

హైదరాబాద్, మహా: భారతీయ చలనచిత్ర సంగీత నందనవనంలో ఎనిమిది దశాబ్దాల పాటు వసంత గీతమై ప్రతిధ్వనించిన ఒక అద్భుత స్వర ప్రవాహం మౌనమైంది. సప్తస్వరాల సోయగాన్ని, భావగర్భితమైన గాత్రాన్ని మేళవించి కోట్లాదిమంది హృదయాలను రంజింపజేసిన సంగీత సరస్వతి ఆశా భోంస్లే నిష్క్రమణ భారతీయ కళారంగానికి తీరని లోటు. ఆమె కేవలం ఒక గాయని మాత్రమే కాదు; ఒక తరం ఆకాంక్షలకు ప్రతిరూపం, అలుపెరుగని పోరాట పటిమకు నిదర్శనం. గాజుల గలగలల నుంచి గజల్‌లోని గంభీరత వరకు, పల్లె పదాల నుంచి పాప్ సంగీతం వరకు ఆమె చేయని ప్రయోగం లేదు, పలకని రాగం లేదు. తన గాత్రంతో వెండితెరపై నాయికల భావాలకు జీవం పోసిన ఆ గాన కోకిల ప్రస్థానం అక్షరాలా అద్వితీయం, అనన్యా సామాన్యం. ఆశా భోంస్లే జీవితం ఒక సంఘర్షణల సముద్రం. మహారాష్ట్రలోని సాంగ్లీలో ఒక సంగీత కుటుంబంలో జన్మించినా, పసితనంలోనే తండ్రిని కోల్పోయి కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకోవాల్సి వచ్చింది. దిగ్గజ గాయని లతా మంగేష్కర్ నీడలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం ఆమెకు అంత సులభం కాలేదు. కానీ, అసాధారణమైన పట్టుదల, నిరంతర సాధనతో ఆమె తనదైన శైలిని సృష్టించుకున్నారు. 16 ఏళ్ల ప్రాయంలో ప్రేమించిన వాడి కోసం ఇంటి గడప దాటి వెళ్లిన ఆశకు, జీవితం ఆదిలోనే ముళ్ళబాటగా మారింది. అత్తింటి వేధింపులు, భర్త తిరస్కారం ఆమెను ఆత్మహత్య అంచు వరకు తీసుకెళ్లినా, తన కడుపులో పెరుగుతున్న బిడ్డ కోసం మృత్యువును ఎదిరించి నిలిచారు. ఆ పోరాటమే ఆమెను సంగీత వినీలాకాశంలో ధ్రువతారగా నిలబెట్టింది. సంగీతంలో ఆమె బహుముఖ ప్రజ్ఞ అబ్బురపరుస్తుంది. ఓ వైపు 'దమ్ మారో దమ్' అంటూ వెస్ట్రన్ శైలిలో ఉర్రూతలూగిస్తూనే, మరోవైపు 'ఉమ్రావ్ జాన్' వంటి చిత్రాల్లో అత్యంత క్లిష్టమైన గజల్స్‌ను అలవోకగా పలికించారు. 20కి పైగా భాషల్లో, సుమారు 16 వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకోవడం ఆమె కృషీవకత్వానికి నిదర్శనం. కేవలం హిందీ చిత్రాలకే పరిమితం కాకుండా, ప్రాంతీయ భాషలన్నింటిలోనూ తన మధుర గాత్రాన్ని అందించారు. శోకం, విరహం, శృంగారం, ఉత్సాహం.. ఇలా ఏ భావాన్నైనా తన గొంతులో పలికించడంలో ఆమెది అందెవేసిన చేయి. అందుకే ఆమె పాటలు భాషా సరిహద్దులను దాటి ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించాయి. భారత ప్రభుత్వం ఆమెను పద్మవిభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది. అయితే, అవార్డుల కంటే ఆమె సంపాదించుకున్న కోట్లాదిమంది అభిమానుల ప్రేమే గొప్ప పురస్కారం. ఏడు దశాబ్దాల పాటు తన గాత్రంతో మంత్రముగ్ధులను చేసిన ఆమె, తన జీవితాంతం సంగీతాన్నే శ్వాసగా మలచుకున్నారు. వయసు మళ్లినా తన స్వరంలోని తాజాదనం ఏమాత్రం తగ్గకపోవడం ఆమె సాధనలోని గొప్పతనం. ఆశా భోంస్లే భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె పాడిన ప్రతి పాట ఒక జ్ఞాపకమై, ప్రతి స్వరమూ ఒక సాంత్వనై తరతరాల వరకు నిలిచి ఉంటుంది. భారతీయ సంగీతం ఉన్నంత వరకు ఆమె గాత్రం చిరస్థాయిగా మారుమోగుతూనే ఉంటుంది. ఈ స్వర మాంత్రికురాలికి భారతీయ శ్రోతావళి కన్నీటి వీడ్కోలు పలుకుతోంది.



EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com.
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034